# ఈ నెల 19 నుండి 3వ విడత ఆధార్ మొబైల్ క్యాంపులు

**బత్తలపల్లి, జనవరి 18 ప్రభాతవార్త :** ఈ నెల 19నుండి మండలంలో మూడవ విడత మొబైల్ ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపిడిఓ సాయి మనోహర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. బుధవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో మండలంలో ఎక్కడైతే ఆధార్ నమోదు, అప్‌డేటు తక్కువగా వుందో ఆయా సచివాలయాల పరిధిలో ఈ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 19న బత్తలపల్లి 1,2 సచివాలయాలు, తంబాపురం సచివాలయం పరిధిలో, 20న అప్పరాశ్చెరువు, తంభాపురం సచివాలయాలు, 21న రామాపురం, అప్పరాశ్చెరువు సచివాలయం, 23న డి.చెర్లోపల్లి, మాల్యవంతం సచివాలయం, 24న మాల్యవంతం, దంపెట్ల పంచాయితీలలో ఉదయం 9గంటల నుండి ఆధార్ నమోదు, అప్‌డేట్ మొదలవుతుందన్నారు. ఈ నమోదులో పంచాయితీ కార్యదర్శులు, మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొంటారన్నారు. అదేవిధంగా ఆయా సచివాలయాల పరిధిలోని 5 నుండి 15సంవత్సరాలలోపు విద్యార్థులు తమ ఆధార్‌ను అప్‌డేట్ చేసుకునేలా మండల విద్యాశాఖ అధికారి పాఠశాలలకు తెలియజేయాలన్నారు. అంతేకాక ఐకెపి ఏపిఎం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు తెలియజేయాలన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన గొప్ప మహనీయుడు ఎన్టీఆర్


ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

**బత్తలపల్లి, జనవరి 18 ప్రభాతవార్త :** దేశవిదేశాలలో తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన వ్యక్తి నందమూరి తారకరామారావు ఒక్కడేనని, ఆయన చూపిన బాట అందరికి ఆదర్శమని, అటువంటి గొప్ప మహనీయుడిని స్మరించుకోవడం మనం చేసుకున్న అదృష్టమని తెదెపా మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలో టిడిపి నాయకులు ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రాజకీయాలలో నూతన ఒరవడిని సృష్టించిన వ్యక్తి రామారావు అని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్త నడుచుకోవాలని వారు ఆకాంక్షించారు. అంతకు ముందు టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమలలు వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురష్కరించుకుని స్థానిక ఆర్డీటి ఆసుపత్రిలో రోగులకు అన్నధాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాయుడు, సురేంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అబద్దాలు చెప్పే వాళ్లకు నేను సమాధానం చెప్పాలా..?

## - ఎమ్మెల్యే వెంకటరమణప్ప


మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజచేస్తున్న ఎమ్మెల్యే

**పావగడ, జనవరి 18 ప్రభాతవార్త :** నియోజక వర్గంలో అభివృద్ధి పనులు చేశామంటూ అబద్దాలు చెప్పుకుంటూ తిరుగుతున్న జెడిఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్పకు నేను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదంటూ మాజీమంత్రి స్థానిక ఎమ్మెల్యే ఆరోపించారు. పావగడ మున్సిపాలిటీలోని నగరాభివృద్ధి యోజన ద్వారా 23 వార్డులలోను సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణం పనులకు బుధవారం భూమి పూజ నిర్వహించారు. భూమిపూజ నిర్వహించి అనంతరం విలేకర్లుతోమాట్లాడుతూ.. పాదయాత్ర ద్వారా ప్రతి వార్డులోనూ వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు. పట్టణంలోని 2 కోట్లతో సిరా రోడ్డు నిర్మాణం, 50 లక్షలతో మురికి కాలువ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఆసుపత్రి నిర్మాణానికి నాలుగుకోట్ల మంజూరుఅయిందన్నారు. 60నుంచి 70 మంది కుటుంబాలకు బుడబుడికి కుటుంబాలకు ఇళ్ల స్థలాలను కూడా కేటాయించినట్లు తెలిపారు. కమిషన్లు ఇస్తేనే బిజెపి ప్రభుత్వ నిధులను మంజూరు చేస్తుందని విమర్శించారు. రాహుల్ గాంధీ చేసిన భారత్‌జోడో యాత్ర ద్వారా ప్రజలలో కాంగ్రెస్‌పార్టీకి పెరిగినఆధరణచూసి బిజెపిగుండెల్లో భయం పుట్టిస్తున్నదన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదేష్‌బాబు, మాజీ జడ్పి మెంబర్ హెచ్‌వి వెంకటేష్, మున్సిపాలిటీ అధ్యక్షురాలు ధనలక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్లు రాజేష్, ఇమ్రాన్, హనుమంతరాయప్ప, రామాంజినప్ప, రవి, నాగభూషణరెడ్డి, వేలురాజ్, కాంగ్రెస్ ఫార్టీ నాయకులు, ప్రమోద్‌కుమార్, శంకర్‌రెడ్డి, షాబాబు, అవినాష్ పాల్గొన్నారు.

# ఎడ్ల బండ్లకు స్టిక్కర్లు అతికించిన ఎస్ఐ

## - ప్రమాదాల నివారణకు ఇది ఒక మార్గం- ఎస్ఐ లావణ్య


స్టిక్కర్లను అంటిస్తున్న ఎస్ఐ లావణ్య

**అగళి, జనవరి 18 ప్రభాతవార్త :** మండలం నడి బొడ్డులో సువర్ణ ముఖి నది ఏరుపారుతోంది. ఇసుక తోలపడానికి ట్రాక్టర్ల ద్వారా అనుమతి లేదుకానీ, ఎడ్ల బండ్ల ద్వారా ఇసుకను తోలుకునే వెసులుబాటు ఉంది. అందుకే రైతులు పదుల సంఖ్యలో ఎడ్ల బండ్లను పెట్టి ఇసుకను తోలుకుంటున్నారు. 544 హైవే రోడ్డు ద్వారా కసాపురం నుంచి గత 10 రోజుల క్రితం తెల్లవారు జామే ఎడ్ల బండ్లను కట్టుకుని ఇసుకను తోలడానికి వస్తుండగా మంచు ప్రభావంతో ఎదురుగా వస్తున్న, వెనుక వస్తున్న వాహనాలు కనబడక ప్రమాదంలో ఎడ్ల మండ్లను తోలుతున్న ఇద్దరు వ్యక్తులు, ఒక ఎద్దు అక్కడికక్కడే మృతిచెందిన విషయం పాఠకులకు విధితమే. దీనిని దృష్టిలో ఉంచుకుని ఎస్ఐ లావణ్య, ఎఎస్ఐ బషీర్, జమేదార్ సూర్యప్రకాష్, పోలీసు సిబ్బంది, మండలంలోని ఎడ్ల బండ్లు ఉన్న రైతులు పిలిపించి వారికి ఎస్ఐ లావణ్య అవగాహన కల్పించడంతోపాటు ఎడ్ల బండ్లకు రేడియం స్టిక్కర్లు వేసుకుంటే కొంత వరకు ప్రమాదాలు నివారించ వచ్చని అందుకే ఈ కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు.

# రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలు

**ఉరవకొండ, జనవరి 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రేణిమాకుపల్లి గ్రామంవద్ద బుధవారం మధ్యాన్నం రెండు ద్విచక్రవాహనాలు పరస్పరం ఢీకొని జరిగిన ప్రమాదంలో రాయదుర్గం మండలంకు చెందిన పెద్దన్న, డి.హీరేహాల్‌కుచెందిన మురళీతోపాటు బూదగవిగ్రామానికిచెందిన సుధాకర్‌కు గాయాలయ్యాయి. ఉరవకొండ నుండి రేణిమాకుపల్లిలో జరుగుతున్న మారెమ్మ ఊరిదేవర కార్యక్రమానికివెళుతున్న పెద్దన్న,మురళీ ద్విచక్రవాహనాన్ని రేణిమాకులపల్లి నుండి ఉరవకొండ వైపునకు వస్తున్న సుధాకర్ ద్విచక్ర వాహనం పరస్పరం ఢీకొన్నాయి. దీంతో స్థానికులు గాయపడిన ముగ్గురిని ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్సనందిస్తున్నారు. కాగా వైద్యుల సూచనల మేరకు సుధాకర్‌ను జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



గాయపడిన వారికి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందిస్తున్న దృశ్యాలు

# విశ్వవిఖ్యాత.. మరువం నీ ఘనత

## - మాజీ ఎమ్మెల్సీ గుండుమల


ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్, జనవరి 18 ప్రభాతవార్త :** విశ్వ విఖ్యాత మరువం నీ ఘనత అంటూ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. బుధవారం విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, మకుటం లేని మహారాజు తెలుగు జాతికి ఆదర్శప్రాయుడైన స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి వేడుకలు మడకశిర పట్టణంలో బుధవారం అంగరంగ వైభవంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తేదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. మరపురాని జ్ఞాపకం తెలుగు జాతి గౌరవం ఎన్టీఆర్ అని తెలుగు వాడి సత్తా దశదిశలా వ్యాపింపజేసిన, నవరస నట సార్వభౌముడు, తెలుగు దేశ పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, డాక్టర్ స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రజలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, సత్యసాయి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు భక్తర్, పట్టణ అధ్యక్షులు మనోహర్, మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ, కల్లుమరి నాగరాజు, కౌన్సిలర్లు శ్రీనివాసులు, హనుమంతు, శీనప్ప, ఓబన్న, కృష్ణనాయక్, అక్కంపల్లి బాలన్న, తిమ్మరాజు, మాజీ వైస్ ఎంపిపి గోపాలప్ప, మండల పట్టణ తెలుగు దేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంధ్రుల ఆరాధ్యదైవం స్వర్గీయ నందమూరి తారకరామారావు

## - రొద్దంలో ఘనంగా నందమూరి ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు


ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుర్పిస్తున్న బి.కె. టిడిపి శ్రేణులు

**రొద్దం, జనవరి 18 ప్రభాతవార్త :** ఆంధ్రుల అరాధ్య దైవం తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి సందర్భంగా రొద్దం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను టిడిపి శ్రేణులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్య క్షులు బి.కె పార్థసారథి, రొద్దం అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, నియోజకవర్గ కమిటి అధ్యక్షులు చిన న్నప్పయ్య, లీలావతి, తులసి, చంద్రశేఖర్‌నాయుడు, వాల్మీకి చంద్ర, హరీష్, మాజీ సర్పంచ్ అశ్వర్థనారాయణ నరసింహారెడ్డి, రాజప్ప, రెడ్డిపల్లి నాగరాజు, అశ్వర్థ మురళీ, అక్బర్, చంద్రన్న, సర్పంచ్ మంజు, ఉగ్రప్ప రుద్రనాగప్ప, వెంకటేష్, సర్పంచ్ నాగరాజు, పుల్లప్ప, గోవిందా, తిరుపతయ్య, మైలారప్ప, సత్తి రాజప్ప, రామకృష్ణ, శశాంక్, నారాయణ టిఎన్‌ఎస్‌ఎఫ్ హరి, బత్తప్ప, దాసరి రామాంజి, దొడగట్ట రామచంద్ర, జయరాం, పెద్ద చిక్కలరెడ్డి, నారాయణ, ముత్యాలు, మంజు, ప్రభాకర్ కిష్టప్ప లు పాల్గొని స్వర్గీయ నంద మూరి తారకరామారావు చిత్రపటానికి పూల మాలలువేసి ఘనంగానివాళులర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు.

# రైతులకు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే షాపులను సీజ్ చేస్తాం

## - ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న ఏవో నివేదిత

**రొద్దం, జనవరి 18 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను ఏఓ నివేదిత ఆకస్మికంగా తనిఖీ చేసి ఎరువుల లభ్యత గురించి దుకాణాదారులకు తెలియజేశారు. 113 బస్తాల యూరియా లభ్యత ఉన్నదని .. అవసరమైతే రైతులు దుఖానాలకు వచ్చి తీసుకెళ్ల వచ్చునన్నారు. మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రాల్లో యూరియా రెండు మూడు రోజుల్లో అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ఎరువులను రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే ఎరువుల దుఖానాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అలాగే ఎరువుల నిల్వకు సంబంధించి దుఖానాల్లో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణాధికారి అంజాద్ పాల్గొన్నారు.


# యువత క్రీడల్లో రాణించాలి

## - తేదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ


మాట్లాడుతున్న తేదేపా నేత సవితమ్మ

**పెనుకొండ, జనవరి 18 ప్రభాతవార్త :** యువత క్రీడల్లో రాణించాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి సవితమ్మ పేర్కొన్నారు. తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు నందమూరితారక రామారావు 27వ వర్ధంతి, శతజయంతోత్సవాల్లో భాగంగా సవితమ్మ ఆధ్వర్యంలో పెనుకొండ నియోజకవర్గం స్థాయిలో ఎన్టీఆర్ మెమోరియల్ క్రికెట్ పోటీలను బుధవారం ప్రారంభించారు. అంతకు ముందు ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ విగ్రహం ముందు 100 టెంకాయలను కొట్టి ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. క్రికెట్ పోటీలు ప్రారంభించి ఆమె మాట్లాడుతూ.. క్రీడల ద్వారానే ఉన్నత స్థాయిని అధిరోహించ వచ్చన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ నెల రోజులపాటు 50 జట్లు ఆడతాయన్నారు. విజేతలకు 50వేల 116 రూపాయలు, రన్నర్‌కు 30,116 రూపాయలు బహుమతి అందజేస్తామని తెలిపారు. అనంతరం టాస్ ఎగరేసి క్రీడాకారులను పరిచయం చేసుకుని టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టిఆర్ వర్ధంతి వేడుకలు


ఎన్టిఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**గుత్తి, జనవరి 18 ప్రభాతవార్త :** తెలుగుజాతి ఔన్నత్యాన్ని అంతర్జాతీయ స్థాయిలో రాణింప చేసిన ఘనత ఎన్టిఆర్‌కే దక్కుతుందని వక్తలు పేర్కొన్నారు. గుత్తి పట్టణంలో బుధవారం టిడిపి ఆధ్వర్యంలో ఆపార్టీ వ్యవస్థాపకులు ఎన్టిఆర్ 27వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మన్రో సత్రం వద్ద ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కొత్తూరులోని అనాధాశ్రమంలో నిత్యావసరసరుకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇన్‌చార్జ్ హరినాథ్‌గౌడ్, పట్టణ, గ్రామీణ కన్వీనర్లు రవిశంకర్‌గౌడ్, బద్రివలి, రాష్ట్ర కార్యదర్శులు వెంకటశివుడుయాదవ్, గోవిందు, జిలాన్, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ శ్రీనివాసయాదవ్, మహమ్మద్‌అలి, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ అడుగు జాడల్లో నడుద్దాం

## - టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి

**అమరాపురం, జనవరి 18 ప్రభాతవార్త :** దేశంలో ఎందరో మహానుభావులు జన్మించారని.. ఆ కోవకు చెందిన యుగ పురుషుడు దివంగత నేత ఎన్టీ రామారావు అని ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడిచి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తెద్దామని టిడిపి రా ష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. మండల పరిధిలోని గొల్ల మారెన్న పల్లి గ్రామంలో ఎన్టీఆర్ 27వ వర్ధంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్టీరామారావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుర్పించడంతపాటు టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ చేపట్టిన అనేక సంస్కరణలు సంక్షేమ పథకాల ద్వారా నేడు రాష్ట్రంలో ఆయన ఆశయాలను చంద్రబాబునాయుడు అనుసరిస్తునా న్నరన్నారు. ద్వితీయ శ్రేణి నాయకులకు రాజకీయ పదవులను కట్టబెట్టిన మహానాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ఒక్క చాన్స్ పేరుతో రాష్ట్రాన్ని ప్రస్తుత పాలకుడు జగన్‌మోహన్‌రెడ్డి రావణ కాష్టగా మార్చారని వైకాపా ప్రభుత్వాన్ని ఢీకొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మహనీయులు వర్ధంతి, జయంతి వేడుకలను జరుపుకోవడంలో అర్థం ఉందని. ఇది వారు చేసిన సేవలను రాబోవు భావి తరాలకు తెలియజేయడంతోపాటు వారి ఆశయాలను పిల్లలు పాటించే విధంగా తీర్చి దిద్దడానికి ఆవకాశం ఉందన్నారు. గొల్లమరెన్న పల్లి రోడ్లు, పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం తదితర సమస్యలను టిడిపి ప్రభుత్వం అధికారం లోకి రాగానే తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గణేష్, జిల్లా కార్యదర్శి నరసింహమూర్తి, మాజీ కన్వీనర్ శివరుద్రప్ప, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్య క్షులు జయకుమార్, టిఎన్‌ఎస్‌ఎఫ్ కార్యదర్శి నవీన్, మాజీ సర్పంచులు శకునప్ప, హనుమంతరాయ, దాదపీర్, గ్రామ పంచాయతీ టిడిపి అధ్యక్షులు తిప్పయ్య, కోఆర్డినేటర్ కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు గొల్లమారెన్నపల్లి రామచంద్ర, మురళీ, మాజీ డీలర్ చిత్తన్న, నాగరాజు,చిత్తప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి


ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న తేదేపా నాయకులు

**మడకశిర జనవరి 18 ప్రభాతవార్త;** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఈరణ్ణ ఆధ్వర్యంలో తేదేపా నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఈరణ్ణ మాట్లాడుతూ తెలుగు జాతి ముద్దుబిడ్డ సామాన్యులకు సైతం రాజకీయాలను పరిచయం చేసి తన ఔనత్యాన్ని చాటుకున్న వ్యకి నందమూరి తారకరామారావు భౌతికంగా దూరమై 27 సంవత్సరాలు గడిచిన ఆయన చూపిన మార్గం ఆయన చేసిన అభివృద్ధి నేటికి మార్గదర్శకం అన్నారు. తెలుగుజాతి గౌరవాన్ని దశ దిశల వ్యాపిం చేసిన గొప్ప వ్యక్తి నందమూరి తారక రామారావు అలాంటి మహానుభావుడి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బాలింతలకు పండ్లు పాలు బ్రెడ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు ఎల్లోటి ఆదినారాయణ, అశ్వత్తామప్ప,మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ ఓబులేశు, ప్రకాష్, కన్వీనర్ రామాంజినేయులు, రాజగోపాల్, క ృష్ణప్ప, ఈశ్వర్‌సాగర్, రమేష్, ఈశ్వరప్ప, వీరకేతప్ప, జైరామప్ప, శివకుమార్, మవారేగౌడ, తిమ్మేగౌడ, నాగరాజు, నరేష్, చెన్నయ్య, నరసేగౌడు, ప్రవీణ్,అంజినప్ప, తిప్పేస్వామి, సుదర్శన్, పాండురంగప్ప,రవి,ప్రకాష్, గోపాల్, శివప్ప నరసయ్య అంజి,బాలు, మంజునాథనతదితరులు పాల్గొన్నారు.

# కుంచటిగ సముదాయ భవన నిర్మాణానికి మధుగిరి ఎమ్మెల్యే 2లక్షల విరాళం


మధుగిరి ఎమ్మెల్యే వీరభద్రయ్యను సన్మానిస్తున్న కుంచటిగలు

**మడకశిర జనవరి 18 ప్రభాతవార్త;** మండల పరిధిలోని బేగార్లపలి ్ల వద్ద నిర్మిస్తున్న కుంచ టిగల సముదాయ భవన నిర్మాణానికి కర్నాటక రాష్ట్రం మధు గిరి ఎమ్మెల్యే వీరభద్ర య్యని యోగాజకవర్గ కుంచటిగల సంఘం అధ్యక్షుడు అనంత రాజుకు బుధవారం రూపాయలు 2లక్షల విరాళం అందించారు. కుంచటిగల సముదాయ భవననిర్మాణం పనులను మధుగిరి ఎమ్మెల్యే వీరభద్రయ్య పరిశీలించి తన వంతుగా రూపాయలు 2లక్షలను కుంచటిగ సంఘం అధ్యక్షుడు అనంత రాజుకు అందించారు. ఈసందర్భంగా అధ్యక్షులు అనంతరాజు సంఘం తరపున వారికి క ృతజ్ఞతలు తెలియజేసి ఆయనకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ చౌడప్ప, కోశాధికారి ఎం.రంగనాథ్, విశేష గౌరవ అధ్యక్షుడు నాగరాజు, మాజీ గౌరవ అధ్యక్షుడు హలుకూరు కాంతరాజు. సంఘం డైరెక్టర్లు రామలింగప్ప,లాయర్ రంగనాథ్, మంజునాథ్, ఆర్కేనరసింహ మూర్తి, రాజు గౌడ, బి.కాంతరాజు, నరేంద్ర, నరసింహారెడ్డి, శ్రీనివాస్, ధానేగౌడు, జగదీష్, లక్ష్మీనారాయణ, మంజునాథ్, సిద్ధేష్, పవన్ మరియు కుంచటిగల కులబాంధవులు పాల్గొన్నారు.

# ఘనంగా సిద్దారూడ స్వామి ఉత్సవాలు

## - ముఖ్య అతిథులుగా రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బసవానంద స్వామిజీ


ఉత్సవంలో పాల్గొన్న టిడిపి ఉపాధ్యక్షులు

**అగళి, జనవరి 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని యారగొండనపల్లిలో వెలిసిన సిద్దారూడ స్వామి ఆశ్రమంలో సిద్దారూడ స్వామి ఉత్సవాలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. సిద్దారూడ స్వామి మూల విరాట్‌కు వివిధ రూపాలతో అభిషేకాలు అనంతరం వివిధ పూలతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. ముఖ్య అతిథిగా కర్ణాటక రాష్ట్రం హుబ్లీ ఆశ్రమం నుంచి బసవానంద స్వామిజీ హాజరై స్వామి ఉత్సవంలో వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజలు ఎప్పుడూ మంచిని ఆలోచించాలని, సమాజానికి మంచి చేయాలని, మానవసేవయే మాధవ సేవ అన్నారు. రోజూ కనీసం 5-10 నిమిషాలైన దైవ కార్యక్రమంలో నిమజ్ఞ కావాలని బోధించారు. ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి స్వాములను ఉద్దేశించి ప్రసంగించారు. మారుమూల గ్రామంలో ఆశ్రమాన్ని నిర్మించి ప్రతి యేటా ఘనంగా వేడుకలను జరపడం అభినందనీయమన్నారు. ఈ వేడుకలు, ఈ ఉత్సవాలు రాబోవు రోజుల్లో కూడా భాగా జరగాలని ఆకాంక్షించారు. పూజా కార్యక్రమం అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విద్యుత్‌టారిఫ్ ప్రతిపాదనలపై వీడియోకాన్ఫరెన్స్

**గుత్తి, జనవరి 18 ప్రభాతవార్త :** పట్టణంలోని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ కార్యాలయంలో మూడు రోజుల పాటు విద్యుత్ టారిఫ్ ప్రతిపాదనల పట్ల వీడియోకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్, సహాయ ఇంజనీర్ కుమార్ తెలిపారు. ఏపి ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ ఆధ్వర యంలో నిర వ్రహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రజలు విద్యుత్ సమస్యల పట్ల తమ అభిప్రాయాలను తెలపాలన్నారు. ఉదయం 10 ఉండి సాయంత్రం 4.30గంటలవరకు మూడురోజులపాటు కొనసాగుతుందన్నారు.

# 20న శ్రీ లక్ష్మినరసింహస్వామి హుండీల లెక్కింపు

## -ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్

**ఉరవకొండ, జనవరి 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయంలోని శాశ్విత హుండీలను ఈనెల 20వ తేదీన శుక్రవారం ఉదయం 9 గంటలకు దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో తెరిచి లెక్కించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. గురువారం ఉదయం 11 గంటలకు ఈనెల 28న జరుగనున్న రథసప్తమి పర్వదిన ఆహ్వాన పత్రికలను విడుదల చేయడం జరుగుతుందని వివరించారు.

# ఘనంగా ఎన్టిఆర్ వర్ధంతి వేడుకలు


ఎన్టిఆర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**విడపనకల్లు, జనవరి 18 ప్రభాత వార్త :** మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి వేడుకలను తేదేపా నాయకులు, కార్యకర్తలు బుధవారం నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో పార్టీ జెండాను ఆవిష్కరించి ఎన్టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తేదేపా నాయకులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల వారి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఎన్టిఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. ఆయన బడుగు, బలహీన వర్గాల కోసం చేసిన సేవా కార్యక్రమాలను స్మరించుకుని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఎన్టిఆర్ తెలుగు వారి ఆత్మగౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటి చెప్పారని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చిన్నమారయ్య, పార్లమెంట్ కార్యదర్శి హనుమంతు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గడేకల్లులో గడపగడపకు మన ప్రభుత్వం

## -కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి


సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**విడపనకల్లు, జనవరి 18 ప్రభాత వార్త :** మండలంలోని గడేకల్లు గ్రామంలో బుధవారం నిర్వహించిన గడపగవడకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నియోజక వర్గం ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. గ్రామస్తులు, వైసిపి నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా శ్రీభీమలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రతి గడపకు వెళ్లి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న పథకాలను మాజీ ఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో కలిసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతి పథకం అర్హులైన లబ్దిదారులకు అందచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోరుబాట పోస్టర్లు విడుదల


పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

**గుత్తి, జనవరి 18 ప్రభాతవార్త :** సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పోరుబాట పోస్టర్లను బుధవారం ఆపార్టీ నాయకులు విడుదల చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ జగనన్న గృహాలకు 5 లక్షలు ఇవ్వాలని, టిడ్కో గృహాలను లబ్దిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టి ఫిబ్రవరి 6 కలెక్టరేట్ వద్ద, 22న విజయవాడలో ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి రామరాజు, రమేష్, మధు, ఎరుకలప్ప, మాబీ, షఫి, డేనియల్, మహమ్మదా, రాజా, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.


# గుప్త నిధుల ముఠా అరెస్ట్


పాత్రికేయుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి యశ్వంత్, పోలీసు అధికారులు

**పుట్టపర్తి టౌన్, జనవరి 18, ప్రభాతవార్త :** పుట్టపర్తి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని నల్లమాడ మండలం వంకర కుంటలో ఒక రైతు పొలంలో గుప్తనిధుల కోసం త్రవ్వకాలు జరిపిన ముఠాను అరెస్ట్ చేసినట్లు డిఎస్‌పి డాక్టర్ యశ్వంత్ తెలిపారు. బుధవారం డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరులసమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈనెల 14న వంకరకుంటలో ఒకరైతుపొలంలో త్రవ్వకాలు చేపట్టారన్నారు. ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ ఆదేశాల మేరకు ఒక బృందంగా ఏర్పడి వివిధప్రాంతాలలో గాలించి ముఠానుపట్టుకున్నట్లు తెలియజేశారు. నల్లమాడ ఎస్ఐకి వచ్చిన ఫిర్యాదుమేరకు కేసు దర్యాప్తు చేసినట్లు తెలిపారు. నల్లమాడ సిఐ నిరంజన్ రెడ్డి, డిఎస్‌పి పర్యావేక్షణలో మూడు బృందాలుగా ఏర్పడి కేసు ఛేధించామన్నారు. దర్యాప్తులోభాగంగా ఖమ్మంకు చెందిన నిజాముద్దీన్, నల్లమాడకు చెందిన శివశంకర్ రెడ్డి, నరేంద్రరెడ్డి, శ్రీనివాసులు, విజయ్, చాంద్‌బాషా, తమిళనాడుకు చెందిన మురుగన్, సురేష్, నల్లమాడకు చెందిన నాగమణిలను అరెస్ట్‌చేసి త్రవ్వకాలకు వాడినపరికరాలు, ముద్దాయిల సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇంకా కొంత మందిని అరెస్ట్ చేయవలసి ఉందని, ఈ కేసులో ప్రధాన నిందితుడు నిజాముద్దీన్‌తో నాగమణి కలసి తన భర్త ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాష్‌ను హత్యచేయడానికి కుట్ర చేసిందన్న విషయం కూడా బయటపడిందన్నారు. తన భర్త తనను నిరాదరణకు గురి చేయడంతో కుట్రపన్నినట్లు తేలిందన్నారు. ఈ కేసును తదుపరి దర్యాప్తుకై అనంతపురం పోలీసులకు బదిలీ చేస్తామన్నారు. త్రవ్వకాల కేసు ఛేధించిన సిఐ నిరంజన్ రెడ్డి, నల్లమాడ ఎస్ఐ వలిబాషా, ఓడిసి ఎస్ఐ గోపికుమార్, బుక్కపట్నం, అమడగూరు ఎస్ఐలు నరసింహులు, వెంకటరమణలను డిఎస్‌పి అభినందించారు.

# ఎస్ఐ ప్రతాప్‌ను కలిసిన జడ్పిటిసి, సచివాలయ కన్వీనర్

**గుడిబండ, జనవరి 18 ప్రభాతవార్త :** మండలానికి నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ప్రతాప్‌ను గుడిబండ జడ్పిటిసి భూతరాజు, వైకాపా సచివాలయ కన్వీనర్ శివకుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా మండలంలోని పరిస్థితులను చర్చించారు.


ఎస్ఐకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

## ప్రజాపిత బ్రహ్మ బాబా 54వ వర్ధంతి వేడుకలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న బాణా నాగేశ్వర్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, జనవరి 18 ప్రభాతవార్త**

పట్టణంలోని తేరుబజార్‌లోని ఓంశాంతి మందిరంలో బుధవారం ప్రజాపిత బ్రహ్మకుమారి విశ్వవిద్యాలయం ఫౌండర్ ప్రజాపిత బ్రహ్మ బాబా 54వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు బ్రహ్మకుమారి ఈశ్వరి విశ్వవిద్యాలయం ప్రతినిధి బ్రహ్మకుమారి పద్మ అక్క ఆధ్వర్యంలో జరిగాయి. బ్రహ్మకుమారి పద్మ అక్క ఆహ్వానం మేరకు శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయకమిటీచైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. 1936లో ఈ సంస్థను ప్రారంభించడం జరిగిందని, 1969లో ప్రజాపిత బ్రహ్మ బాబా తనువు చాలించారన్నారు. 140 నుండి 150 వరకు దేశ విదేశాల్లో పరమాత్ముని యొక్క సందేశాన్ని తెలియపరుస్తూ అనేక మంది జీవితాలను నైతిక విలువలను పెంచుతూ జీవితాన్ని తయారు చేశారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షులు మద్దిలేటి, వాసవిక్లబ్ మాజీ అధ్యక్షురాలు భూమా రాగిణి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు బ్రహ్మ విందును స్వీకరించారు.

## పుట్లూరులో ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు



బ్రెడ్లు అందచేస్తున్న దృశ్యం

**పుట్లూరు, జనవరి 18 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో ఎన్‌టిఆర్ 27వ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుదర్శన్‌నాయుడు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు అండగా ఎన్‌టిఆర్ చేసిన సేవలను కొనియాడారు. ముందుగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా స్థానిక ఆసుపత్రికి చేరుకుని అక్కడ రోగులకు బ్రెడ్లు, పండ్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు విజయ్‌కుమార్‌నాయుడు, రవీంద్రనాయుడు, శివశంకర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, ఓబుళనాయుడు, గోపాల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, రవికుమార్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, భాస్కర్ నాయుడు, మల్లేపల్లి చంద్ర, నాగేశ్వర్‌రెడ్డి, పెద్దయ్య, కుళ్లాయప్ప, తీర్థమయ్య, రామాంజినేయులు, శ్రీనివాసులురెడ్డి, రాము, జగదీష్, ప్రసాద్‌రెడ్డి, వెంకటనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌బికెల్లో ఎరువులు, క్రిమిసంహారక మందులు అందుబాటులో ఉండేలా చూడాలి

**పుట్లూరు, జనవరి 18 ప్రభాతవార్త**



డిటికి వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు, క్రిమిసంహారక మందులు రైతులకు అందుబాటులో వుండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు బుధవారం డిప్యూటి తహశీల్దార్ మల్లేష్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మండలంలో 13 ఆర్‌బికె కేంద్రాలు వున్నప్పటికి ఎక్కడా రైతులకు ఎరువులు, క్రిమిసంహారకమందులు, విత్తనాలు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేటు దుకాణాల్లో నాశిరకం మందులతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా ఆర్‌బికెల్లో ఎరువులు, క్రిమిసంహారకమందులు, విత్తనాలు అందుబాటులో వుండేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు శ్రీనివాసులరెడ్డి, ఉపాధ్యక్షులు సూర్యనారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాయలచెరువులో సినీపక్కీలో చోరీ

**యాడికి, జనవరి 18 ప్రభాతవార్త**

మడంలంలోని రాయలచెరువు గ్రామంలో బుధవారం సినీపక్కీలో ఓ దొంగ రైతు నుండి 17,500 రూపాయలను చోరీ చేసినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు పూల మసూద్‌వలి అనే రైతు తాను పండించిన పంట ధాన్యమును వ్యాపారస్తులకు విక్రయించాడు. అయితే మొదట నుండి ఈ రైతునే గమనిస్తూ వున్న ఓ వ్యక్తి టీ హోటల్‌లోకి పిల్చుకుని వెళ్లి నమ్మకస్తుడిలా నటిస్తూ తాను వ్యాపారుడినేనని నమ్మబలికి పండించిన పంట ధాన్యం విక్రయించగా ఆ వివరాలు తెలిపే పట్టిని చూపించమని కోరాడు. వెంటనే మసూద్‌వలి పట్టిని బయటకు తీయబోగా నగదు కూడా చేతికి వచ్చింది. అది గమనించిన నమ్మకస్తుడిగా ఆ దొంగ పాదరసంలా కదిలి అతిని చేతిలో వున్న నగదును దొరకపుచ్చుకుని అక్కడి నుండి పరారయ్యాడు. మసూద్‌వలి అందరిని గుంపుగా చేసేలోపు ఆ దొంగ మోటర్‌సైకిల్‌పై వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. మసూద్‌వలి లబోదిబో మంటూ యాడికి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు అతను తెలిపాడు.

## నేడు ఖాద్రీసున్ని దర్శించుకోనున్న మంత్రి రోజా

**కదిరి, జనవరి 18 ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్ది గాంచిన శ్రీ ఖాద్రి లక్ష్మినరసింహస్వామిని దర్శించుకోవడానికి నేడు (గురువారం) రాష్ట్రపర్యటక శాఖ మంత్రి ఆర్‌.కె.రోజా విచ్చేస్తున్నట్లు ఆలయ పాలక మండలి చైర్మన్ జరిపిటి గోపాలకృష్ణ, ఈఓ పట్టెం గురుప్రసాద్‌లు తెలిపారు. ఉదయం 9 గంటల సమయంలో స్వామివారిని దర్శించుకుని అనంతరం కటారుపల్లిలో వేమన ఉత్సవాలకు హాజరు కానున్నట్లు వారు తెలపారు. కావున ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

## నేటి నుండి ఆధార్ క్యాంపులు

**పుట్లూరు, జనవరి 18 ప్రభాతవార్త**

మండలంలో గురువారం నుండి ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ యోగానందరెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ క్యాంపులు ఈ నెల 19 నుండి 24వతేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా 19న పుట్లూరు, కడవకల్లు, మడ్డిపల్లి, తక్కళ్లపల్లి, 20న బాలాపురం, చెర్లోపల్లి, వెల్లుట్ల, శనగల గూడూరు, 21న కోమటికుంట్ల, చెర్లోపల్లి, వెల్లుట్ల, శనగల గూడూరు, 23న కోమటికుంట్ల, అర్కటివేముల, మడుగుపల్లి, కందికాపుల, 24న పుట్లూరు, సూరేపల్లి, కుమ్మనమల, కందికాపుల గ్రామాల్లో ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావునా సంబంధిత గ్రామ సచివాలయాల వాలంటీర్లు ఆయా తేదీల్లో గ్రామ ప్రజలకు ఆధార్ సేవలు అందించాలని ఆయన తెలియచేశారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

**పుట్లూరు, జనవరి 18 ప్రభాతవార్త**

మండలంలోని పేకాట స్థావరాలపై ఎస్‌ఐ వెంకటప్రసాద్ సిబ్బందితో కలిసి బుధవారం దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని కోమటికుంట్ల గ్రామంలో పేకాట ఆడుతున్న 6 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 26,700 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

## ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదానం



ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**యాడికి, జనవరి 18 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరారావు వర్ధంతి సందర్బంగా బుధవారం యాడికి శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం ప్రాంగణంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు రక్తదానం నిర్వహించారు. అంతకుమునుపు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ నటునిగా పరిచయమై తన నటన ప్రతిభతో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ తదితర అవార్డులను పొందారని పార్టీ స్థాపించిన సంవత్సరంలోపే ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం దేశ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించతగ్గ చరిత్ర నందమూరి తారకరామారావుదేనని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రంగయ్య, మాజీ సర్పంచు గోపాల్‌నాయుడు, రుద్రమనాయుడు, రూపునేని రాజశేఖర్, మధురాజు, దేరంగుల నాగశేఖర్, లక్ష్మణ్, రామానాయుడు, సుబహాన్, రజక శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు

**యల్లనూరు, జనవరి 18 ప్రభాతవార్త**



ఎన్‌టిఆర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో ఎన్‌టి రామారావు 27వ వర్ధంతి వేడుకలను టిడిపి నాయకులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ రాజకీయాల్లోకి వచ్చి 9 నెలల్లో అధికారం చేపట్టి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముఖ్యంగా కూడు, గుడ్డ, నీడ అనే నినాదంతో రెండు రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా ఇళ్ల అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దొడ్లో రామాంజినేయులు, గంగిరెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

## ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి - డిఎల్‌డిఓ

**యల్లనూరు, జనవరి 18 ప్రభాతవార్త**



రికార్డులను పరిశీలిస్తున్న డిఎల్‌డిఓ ఓబుళమ్మ

మండలంలోని ఆయా పంచాయతీ సచివాలయాల్లో 19వతేదీ నుండి నిర్వహించే ఆధార్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిఎల్‌డిఓ ఓబుళమ్మ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పెద్దమల్లేపల్లి, 85 నిట్టూరు, యల్లనూరు-1 సచివాలయాలను ఆమె సందర్శించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రతి రోజు మూడు గంటలకు స్పందన ప్రోగ్రాం నిర్వహించాలని అవగాహన కల్పించారు. అలాగే రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపిడిఓ రామచంద్రారెడ్డి, ఇఓఆర్‌డి విజయశేఖర్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శి గీత, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి

**యల్లనూరు, జనవరి 18 ప్రభాతవార్త**



చికిత్స పొందుతున్న ఈశ్వరమ్మ

మండలంలోని తిమ్మంపల్లి గ్రామానికి చెందిన అరవీటి ఈశ్వరమ్మ (82) అనే వృద్ధురాలు చికిత్స పొందుతూ మృతి చెందింది. వివరాలు ఇలా వున్నాయి. ఈశ్వరమ్మ ఇంటిలో వంట చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకుని గాయపడింది. దీంతో ఆమెను బంధువులు చికిత్స నిమిత్తం అనంతపురంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమె కుమార్తె రమాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు



ఎన్‌టిఆర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**అమడగూరు, జనవరి 18 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తేదేపా కార్యాలయంలో బుధవారం టిడిపి కన్వీనర్ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి వ్యవస్థాపకులు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కన్వీనర్ మాట్లాడుతూ నాడు ఎన్‌టిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికి అమలవుతున్నాయన్నారు. ఉత్తమ పాలనతోనే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నారని ఎన్‌టిఆర్‌ను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు మేలు చేయాలన్నారు. అనంతరం పుట్టపర్తిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, వడ్డెర్ల సంఘం మండల అధ్యక్షులు క్రిష్టప్ప, కుమార్‌రెడ్డి, ఫోటో స్టూడియో మూర్తి, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, తిరుపాల్, రామచంద్ర, శంకర్‌నాయుడు, నరసింహమూర్తి, అంగడి అమర్‌నాథ్, పెద్దక భాస్కర్‌రెడ్డి, సుబ్రమణ్యం, డాక్టర్ శ్రీనివాసులు, మలక రాజారెడ్డి, బిసి సెల్ మండల అధ్యక్షులు నాగరాజు, ఐటిడిపి శ్రీనివాసులు, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవరలో పాల్గొన్న రమేష్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, జనవరి 18 ప్రభాతవార్త**

రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి స్వగ్రామంలో బుధవారం జరిగిన గ్రామదేవరలో తాడిపత్రికి చెందిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా పెద్ద పప్పూరు మండలం సింగన గుట్టపల్లి గ్రామంలో జరిగిన దేవర మహోత్సవంలో రమేష్ రెడ్డి పాల్గొన్నారు.



దేవరకు హాజరైన రమేష్‌రెడ్డి

## జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



సచివాలయంలో సర్వీసుల గురించి అవగాహన చేస్తున్న కలెక్టర్

**నంబులపూలకుంట, జనవరి 18, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వెలిచెలమల, గౌకనపల్లి, మర్రికొమ్మదిన్నె సచివాలయాలను బుధవారం జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని, యూనిఫామ్ ధరించకుండా రావడం తగదని, ఆయా సచివాలయాలకు వస్తున్న సర్వీసులను మరిన్ని పెంచాలని ఆదేశించారు. సచివాలయంలో అందిస్తున్న సర్వీసుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, అన్నిరకాల సర్వీసులను అందించాలన్నారు. ఆయా సచివాలయాల పరిధిలో ఈ శ్రమ, ఆయుష్మాన్ భారత్ లక్ష్యాలను పూర్తిగా చేరుకోవాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్స్ తదితర భవన నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలని, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు నిత్యం పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఆదినారాయణ, తహసిల్దార్ రవినాయక్, ఈఓఆర్‌డి, సచివాలయ ఉద్యోగులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో, టిప్పర్ ఢీ

### - 8 మంది కూలీలకు గాయాలు

**నల్లచెరువు, జనవరి 18, ప్రభాతవార్త:**



గాయపడిన వారిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి నిర్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్యే కందికుంట

మండల పరిధిలోని బొమ్మిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన మహిళలు ఉదయం ఆటోలో ఒరువాయి పంచాయతీలోని మారిశెట్టిపల్లికి కూలీ పనులకు వెళ్తున్న మార్గం మధ్యలో ఆటోను టిప్పర్ ఢీ కొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న 8 మంది మహిళలకు గాయాలయ్యాయి. పరిసర ప్రాంతాలలోని గ్రామ ప్రజలు హుటాహుటిన 108కు ఫోన్ చేసి కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులలో రాధమ్మ అనే మహిళకు కాలు విరిగి తీవ్రంగా గాయపడటంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం తిరుపతి సిమ్స్‌కు తరలించారు. మరో మహిళ సాలెమ్మకు చెయ్యి విరిగి తీవ్రంగా గాయపడింది. మిగిలిన 6 మందికి స్వల్ప గాయాలు అయ్యాయి. ఆటోలో మొత్తం 8 మంది మహిళ కూలీలు, ఆటో డ్రైవర్ ఉన్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించి. గాయపడిన వారికి రూ. 15వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అదేవిధంగా మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, నల్లచెరువు మండల టిడిపి కన్వీనర్ బొమ్మిరెడ్డిపల్లి రాజశేఖర్‌లు గాయపడిన వారిని పరామర్శించారు.

## బడుగు బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్

### - మాజీ ఎమ్మెల్యే అత్తార్

**కదిరి, జనవరి 18 ప్రభాతవార్త**



ఎన్టీఆర్‌కు నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే అత్తార్

బడుగు బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం కల్పించిన విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా పేర్కొన్నారు. ఇందులో భాగంగా బుధవారం ఎన్టీఆర్ 27వవర్ధంతిని పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మొటుకుపల్లి గ్రామంలోని ఆర్డిటి కార్యాలయంలోని మానసిక వికలాంగుల పిల్లలకు పాలు, బ్రెడ్లు అత్తారుచాంద్ బాషా చేతులు మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఆయన అడుగు జాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

**తలుపుల,జనవరి18,ప్రభాతవార్త:**

మండలకేంద్రంలోని బస్టాండు మూడురోడ్ల కూడలి వద్ద టీడీపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు.మ ఉందుగా ఆయన చిత్ర పఠానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలన చిత్ర రంగంలో మన దేశం మొదటి చిత్రం ద్వారా వచ్చి ఎంతో మంది ప్రజల హృదయాలను సొంతం చేసుకున్న వ్యక్తి ఎన్,టీ,ఆర్. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి 9నెలల వ్యవదిలోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి ప్రజలకు రెండు రుపాయలకే కిలో బియ్యం,రైతులకు సబ్సిడీ విద్యుత్ ఇవ్వడం,సగం ధరకే జనతా వస్త్రాలు ఇవ్వడం,పేదవాడికి పక్కా ఇళ్ళు నిర్మించడం వంటి ఎన్నో పథకాలు తీసుకొచ్చి ప్రజలకు సేవలందించిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముబారక్,కో కన్వీనర్ రాజారెడ్డి,ప్రధాన కార్యదర్శి జయచంద్ర,ఎద్దులరాముడు, అజంతుల్లా,రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## షహమీరియా ఔలియా బాబాను దర్శించిన కందికుంట

**తలుపుల,జనవరి18ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ఎగువపేటలో జరుగుతున్న హజ్రత్ సయ్యద్ మహ్మద్‌షా హుసేనీ షహమీరియా ఔలియా బాబా ఉరుసు మహోత్సవంలో కదిరి మాజీ ఎమ్మెల్యే టీడీపి నాయకుడు కందికుంట వెంకట ప్రసాద్ బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దర్గా పీఠాదిపతి,టీడీపి మండల కన్వీనర్ ముబారక్, అజంతుల్లా రాధాక్రిష్ణ పాల్గొన్నారు.



బాబాను దర్శించుకుంటున్న కందికుంట

## తెలుగువారి కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న టిడిపి శ్రేణులు

**ఓబుళదేవరచెరువు, జనవరి 18, ప్రభాతవార్త**

తెలుగువారి కీర్తిని ప్రపంచ శిఖరాలకు తీసుకువెళ్లిన ధీరోదత్తుడు నందమూరి తారకరామారావు అని తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు. పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ 27వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఓడిసి, కొండకమర్ల కార్యాలయాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి భారీ కేక్ కట్‌చేసి సంబరాలు జరపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు కొండకమర్లకు చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నటసార్వభౌముడిగా తెలుగు చిత్రసీమలో మకుటంలేని మహారాజుగా, రాజకీయ రంగలోనూ బడుగు బలహీన వార్గల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల కాలంలోని అధికారాన్ని చేపట్టి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయచంద్ర, ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, టిడిపి నాయకులు రాజారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రఘునాథరెడ్డి, అంజన్‌రెడ్డి, దారా నాగేంద్ర, చాకివేల శ్రీనివాసులు, రామా నాయుడు, షాను, చాంద్‌బాష, షబ్బీర్, అబ్లు, వెంకటరమణ, సాంబశివారెడ్డి, కుమార్‌రాయల్, మస్తానమ్మ, చలపతి, గిరినాథ్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు బడిశం రామాంజినేయులు, గంగాద్రి, బిసి సెల్ నాయకులు ఆంజనేయులు, జెరిపిటి అంజినప్ప, ప్రసాద్, రామచంద్ర, మనోహర్‌నాయుడు, డాక్టర్ జాకీర్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ మందోజి ఆరీఫ్‌ఖాన్, షాను, ఇర్షాద్, జయచంద్రారెడ్డి, బాలక్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు విజ్ఞాన్ కళాశాల విద్యార్థి ఎంపిక

**ఓబుళదేవరచెరువు, జనవరి 18, ప్రభాతవార్త**



విద్యార్థికి ప్రశంసా ప్రతాన్ని అందచేస్తున్న ప్రిన్సిపాల్

తమిళనాడు రాష్ట్రం తిరుచానూరులో ఈ నెల 26 నుంచి 30వ తేదీ వరకూ జరగబోయే జాతీయస్థాయి హాండ్‌బాల్ పోటీలకు మండల కేంద్రంలోని విజ్ఞాన్ డిగ్రీ కళాశాల విద్యార్థి మహేష్ ఎంపికయినట్లు ప్రిన్సిపాల్ రామక్రిష్ణ తెలియచేశారు. ఈ సందర్భంగా హాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినందిస్తూ ప్రశంశాపత్రాన్ని అందచేశారు. జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయిన విద్యార్థి మహేష్‌ను కళాశాల కరస్పాండెంట్ ఫకృద్దీన్ అభినందించారు. ఈ సమావేశంలో ఏఓ బాబాసార్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**నల్లచెరువు, జనవరి 18, ప్రభాతవార్త**



ఎన్టీఆర్‌కు నివాళులు అర్పిస్తున్న టిడిపి శ్రేణులు

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మహానాయకుడు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్బంగా బుధవారం మండల టిడిపి నాయకులు మాజీ ఎంపిపి మాబు సాహేబ్, పలువురు టిడిపి నాయకులు ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాబు సాహేబ్ మాట్లాడుతూ రాష్ట్ర బడుగు బలహీన వర్గ్గల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి ఆయన చేసిన సేవలను మరోసారి గుర్తు చేసుకోవాలని తెలుగుజాతీ కీర్తిప్రతిష్టలు ప్రపంచానికి చాటి చెప్పిన మహా నాయకునీ 27వ వర్ధంతి కార్యకర్తల మద్య ఘనంగా నిర్వహించుకోవడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఎద్దుల అంజనప్ప, అశ్వత్‌నాయుడు, సీనియర్ నాయకులు బషీర్, అహ్మద్, లక్ష్మీపతినాయుడు, బేకరి నాగరాజు, యువనాయకులు, గుత్తా ప్రసాద్, మదన్‌మోహన్, శ్రీనివాసులు, అంజి, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రదానం



బహుమతులు ప్రదానం చేస్తున్న టిడిపి మండల యువనాయకులు దండే గంగశేఖర్

**నంబులపూలకుంట, జనవరి 18, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తూర్పు నడిమిపల్లి గ్రామంలో నిర్వహించిన కందికుంట నారాయణమ్మ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న టిడిపి మండల యువనాయకులు దండే గంగశేఖర్ బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, ఉత్తమ ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు మరియు పుట్టి ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఆకాక్షించారు. విజేతలుగా నిలిచిన జట్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. నిర్వాహకులు వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని 15 జట్లు పోటీపడి చివరగా టిఎన్ కొత్తపల్లి మరియు తూర్పు నడింపల్లి తలపడగా టిఎన్‌పల్లి జట్టు విజేతలుగా నిలిచాయన్నారు. ఈ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేత జట్టులకు మొదటి బహుమతిగా గెలుపొందిన టి.ఎన్ కొత్తపల్లి జట్టుకు ట్రోఫీతో పాటు రూ. 10వేల రూపాయలు, రెండవ బహుమతిగా తూర్పు నడింపల్లికి ట్రోఫితో పాటు రూ. 5వేల రూపాయలు దండే గంగశేఖర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వేణుగోపాల్‌రెడ్డి, దినేష్, క్రీడాకారులు, యువకులు, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 20న వాహనాల వేలం

**ఓబుళదేవరచెరువు, జనవరి 18, ప్రభాతవార్త**

పోలీస్‌స్టేషన్ పరిధిలో పలు మద్యం కేసుల్లో పట్టబడిన వాహనాలకు సంబంధించి ఈ నెల 20(శుక్రవారం) న వేలం నిర్వహిస్తున్నట్లు ఎస్సై గోపి బుధవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. సత్యసాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పెనుగొండ ఎక్సైజ్ సూపరిండెంట్ ఆధ్వర్యంలో పుట్టపర్తి డిఎస్పీ, నల్లమాడ సిఐ పర్యవేక్షణలో వాహనాలను వేలం వేయనున్నామని ఎస్సై ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఔత్సాహికులు ధరావత్తు రుసం రూ 2వేలు చెల్లించి వేలం పాల్గొనాలని ఆయన పిలుపు నిచ్చారు.

